TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 27 | శుక్రవారం 22 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించింది



పేజీ 2లో

బాధితురాలిని నిందించడం కాదు.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలి

కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..

కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..

మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం

కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ రోజు (గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.





## ప్రమాణస్వీకారం సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావన..

### తమిళనాడు గవర్నర్ అభ్యంతరం

తమిళనాడు మంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల పేర్లను ఎమ్మెల్యే ఎస్ రాజేశ్ కుమార్ ప్రస్తావించడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అభ్యంతరం చేప్పారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ రాజేశ్ కుమార్.. దివంగత కాంగ్రెస్ నేతలు కామరాజ్, రాజీవ్ గాంధీలకు జేజేలు పలికారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరును కూడా ప్రస్తావించారు. కలకాలం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. పక్కనే ఉన్న గవర్నర్ ఆర్లేకర్ దీనికి నవ్వుతూనే అభ్యంతరం చెప్పారు. 2





## కేజీ బేసిన్ గ్యాస్ వివాదం.. రిలయన్స్‌కు సుప్రీంకోర్టులో షాక్

దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.12,800 కోట్ల విలువైన ఈ భారీ సహజ వాయువు వివాదంపై విచారణను నిలిపివేయాలన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టమైంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై స్పష్టమైన వ్యాఖ్యలు చేయడం దేశ కార్పొరేట్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 2

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కోసం ఇన్‌ఛార్జిల నియామకం



2

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ ప్రక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించా రు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల కు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు.



## పాకిస్థాన్‌లో పుల్వామా దాడి సూత్రధారి హతం.. 2

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల..



2

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈరోజు(గురువారం) రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.





## టెయిల్ స్ట్రైక్‌కు గురైన ఎయిరిండియా విమానం.. 2

ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్లిన ఎయిరిండియా విమానం ల్యాండింగ్ సమయంలో టెయిల్ స్ట్రైక్‌కు గురైంది. విమానం తోక భాగం రన్‌వేకు తాకడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ సురక్షితంగా ల్యాండ్ చేశారు. తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ఎయిరిండియా అధికారికంగా వివరణ ఇచ్చింది.

## దేశానికి సాంకేతికతను పరిచయం చేసిన నేత రాజీవ్ గాంధీ


దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారు

సోనియా గాంధీ సాహసోపేత

నిర్ణయంతోనే తెలంగాణ కల

సీఎం రేవంత్ రెడ్డి

2లో



# తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించింది

### బాధితురాలిని నిందించడం కాదు.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలి

### కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..

### కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..

### మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం

### కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ రోజు (గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.

**కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..**

నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు. కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహంలో నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తులు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు.

**కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..**

కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వామ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలో ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత ఇప్పుడు లింగ న్యాయం కోసం కూడా పోరాడాలని చెప్పుకొచ్చారు. లింగ న్యాయం వర్ధిల్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు.

## ప్రమాణస్వీకారం సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావన..

### తమిళనాడు గవర్నర్ అభ్యంతరం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు మంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల పేర్లను ఎమ్మెల్యే ఎస్ రాజేశ్ కుమార్ ప్రస్తావించడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అభ్యంతరం చేప్పారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ రాజేశ్ కుమార్.. దివంగత కాంగ్రెస్ నేతలు కామరాజ్, రాజీవ్ గాంధీలకు జేజేలు పలికారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరును కూడా ప్రస్తావించారు. కలకాలం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. పక్కనే ఉన్న గవర్నర్ ఆర్లేకర్ దీనికి నవ్వుతూనే అభ్యంతరం చెప్పారు. అది మీ ప్రమాణస్వీకారంలో భాగంగా కాదని అన్నారు. దీంతో, మంత్రి రాజేశ్ కుమార్ నవ్వుతోనూ తమ ప్రమాణాన్ని ముగించారు తమిళనాడులో 1967 తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగమైన విషయం తెలిసిందే. టీవీకే సారథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఈసారి ఎన్నికల్లో గెలవగా ఇద్దరికి సీఎం విజయ్ కేబినెట్‌లో చోటుదక్కింది. మేజిక్ ఫిగర్ మార్కుకు కొద్ది దూరంలో నిలిచిన టీవీకే పార్టీకి తొలుత కాంగ్రెస్ మద్దతు తెలిపింది. అంతకుమునుపు రాష్ట్రంలో డీఎంకేకు దాదాపు 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. అయితే, డీఎంకే సారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎలాంటి మంత్రిపదవులు చేపట్టలేదు. ఇక నేడు మొత్తం 23 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో 21 మంది టీవీకే ఎమ్మెల్యేలు, ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

## కేజీ బేసిన్ గ్యాస్ వివాదం.. రిలయన్స్‌కు సుప్రీంకోర్టులో షాక్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.12,800 కోట్ల విలువైన ఈ భారీ సహజ వాయువు వివాదంపై విచారణను నిలిపివేయాలన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టమైంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై స్పష్టమైన వ్యాఖ్యలు చేయడం దేశ కార్పొరేట్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో పెద్ద చర్చకు దారితీసింది.కేంద్రప్రభుత్వంతో మధ్యవర్తిత్వానికి సిద్ధమని రిలయన్స్ ఇండస్ట్రీస్ తెలిపింది. ఈ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుంటామని కోర్టుకు రిలయన్స్ లాయర్లు తెలిపారు. సామరస్యపూర్వక పరిష్కారానికి వస్తేనే ఈ కేసు మూసివేస్తామని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ కేసు విచారణ నిలిపివేతపై కేంద్రప్రభుత్వం, అభ్యంతరం వ్యక్తం చేశాయి. భూగర్భం నుంచి రిలయన్స్ బ్లాక్‌లోకి సహజ వాయువు తరలింపుపై సుదీర్ఘ వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ాచీ+జ గ్యాస్‌ను రిలయన్స్ అక్రమంగా వెలికితీసిందంటూ గతంలో కేంద్రం నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. కేంద్రం రికవరీ నోటీసులను సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు గతంలో తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ముకేశ్ అంబానీ సంస్థ ఆశ్రయించింది. ఈ కేసు ఫలితంపై ఆయిల్, గ్యాస్ కార్పొరేట్ రంగంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## టెయిల్ స్ట్రైక్‌కు గురైన ఎయిరిండియా విమానం..

బెంగళూరు: అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్లిన ఎయిరిండియా విమానం ల్యాండింగ్ సమయంలో టెయిల్ స్ట్రైక్‌కు గురైంది. విమానం తోక భాగం రన్‌వేకు తాకడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ సురక్షితంగా ల్యాండ్ చేశారు. తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ఎయిరిండియా అధికారికంగా వివరణ ఇచ్చింది. 'ఢిల్లీ నుంచి బెంగళూరుకు ఎయిరిండియా విమానం టెయిల్ స్ట్రైక్‌కు గురైంది. ఆ సమయంలో ప్రయాణికులు, సిబ్బంది సహా మట్నొత్తం 179 మంది ఉన్నారు. ప్రస్తుతం ప్రయాణికులు, సిబ్బంది అంతా క్షేమంగానే ఉన్నారు. వారంతా సురక్షితంగా విమానం దిగి గమ్యస్థానాలకు చేరుకున్నారు. టెయిల్ స్ట్రైక్‌కు గురైన విమాన సేవల్ని తాత్కాలికంగా నిలిపివేశాం. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో దర్యాప్తు జరుపుతున్నాం' అని ఎయిరిండియా తెలిపింది. 1 విమాన సేవలు నిలిచిపోవడంతో బెంగళూరు నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన ప్రయాణికులకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

**టెయిల్ స్ట్రైక్ అంటే..?**

అంతర్జాతీయ విమాన రవాణా సంఘం ప్రకారం.. టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విమానం తోక భాగం రన్‌వేను తాకినప్పుడు టెయిల్ స్ట్రైక్ ఏర్పడుతుంది. దీని ఫలితంగా విమానం నియంత్రణ కోల్పోవడం, రన్‌వే నుంచి పక్కకు వెళ్లడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి.

## పాకిస్థాన్‌లో పుల్వామా దాడి సూత్రధారి హతం..

### గుర్తు తెలియని వ్యక్తుల కాల్పులు..

బెంగళూరు: అన్వేషనేత్రం ప్రతినిధి

2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో అతడు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు మరణించారు .పుల్వామా దాడికి పాకిస్థాన్‌కు చెందిన జైష్-ఎ-మహ్మద్ (జీవవీ) ఉగ్రసంస్థ బాధ్యత వహించింది. జైష్-ఎ-మహ్మద్ సంస్థకు అనుబంధంగా పని చేసిన హమ్జా బుర్హాన్ పుల్వామా దాడి ప్రణాళికలో కీలక పాత్ర పోషించాడని భారత దర్యాప్తు సంస్థలు అనుమానించాయి. తాజాగా అతడు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హతమవడం సంచలనంగా మారింది. ఇటీవల పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా గుర్తు తెలియని వ్యక్తుల దాడుల్లో హతమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి). గతంలో పఠాన్‌కోట్, సంజ్వాన్, కాందహార్ హైజాక్ వంటి ఘటనలతో సంబంధం ఉన్న పలువురు ఉగ్రవాదులు కూడా ఇదే తరహాలో మృతి చెందారు. కాగా, హమ్జా బుర్హాన్ హత్య వెనుక ఎవరు ఉన్నారో కనిపెట్టేందుకు స్థానిక అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.





## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కోసం ఇన్‌ఛార్జిల నియామకం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ ప్రక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు.పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు.

## దేశానికి సాంకేతికతను పరిచయం చేసిన నేత రాజీవ్ గాంధీ

### దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారు

### సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల

### తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశానికి సాంకేతికతను పరిచయం చేసి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు రాజీవ్ అని కొనియాడారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పుకొచ్చారు.సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు.



తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు.మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల.. చర్చించిన అంశాలివే

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈరోజు(గురువారం) రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కేవీవై-పీడీఎంసీ( , ఎంఐడీహెచ్( పథకాల కింద ఉద్యాన శాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15,262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రమంత్రిని మంత్రి తుమ్మల కోరారు.పామాయిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని పెంచేలా సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన వినతులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

## పాతబస్తీలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్,

పాతబస్తీలో మదీనా సమీపంలోని ఎస్‌వైజే కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం ఉదయం ఈ కాంప్లెక్స్‌లో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఎస్‌వైజే కాంప్లెక్స్‌కు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అగ్ని కీలలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ కాంప్లెక్స్‌లో దాదాపు 100కు పైగా దుకాణాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. షార్ట్ సర్క్యూటే కారణమని భావిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రహదారిపై భారీగా అగ్నిమాపక వాహనాలు నిలిచి ఉండడంతో.. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. దానిని క్లియర్ చేస్తున్నారు. ఎండలు విపరీతంగా ఉంటున్నాయి. దీంతో భారీగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

## తెలంగాణలో మే 25 నుంచి 'మహిళా వారోత్సవాలు'

హైదరాబాద్,

మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా వారోత్సవాలు' నిర్వహించనుంది. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాలు జరుగనున్నాయి. గ్రామీణ మహిళలు, ఎస్‌హెచ్‌జీ యువతులు, బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా జీవనోపాధి యూనిట్లు, రుణమేళాలు, అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ కార్యక్రమం ప్రారంభంకానుంది. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది.

తెలంగాణలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు శుభవార్త. కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. కార్మికుల కనీస వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. కనీస వేతనాలు పెంచిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి గారు కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారు కార్మిక ఉపాది శిక్షణ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కార్మికులకు ఈ శుభవార్తను చెప్పారు. రాష్ట్రంలో కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించి ఆ ప్రాతిపదికన వేతనాలను పెంచినట్టు తెలిపారు. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా 4 విభాగాలుగా విభజించినట్టు చెప్పారు. ఈ విభాగాల కార్మికులకు గతంలో అర్బన్, రూరల్‌గా 2 జోన్లు ఉండేవని, వాటిని ఇప్పుడు 3 జోన్లుగా విభజించామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణలోకి తీసుకుని కనీస వేతనాలను నిర్ణయించామని చెప్పారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం ?12,750



నుంచి ?16 వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం ?13,592 నుంచి ?17 వేలకు, స్కిల్డ్ కార్మికులకు ?13,772 నుంచి ?18,500 లకు, హైలీ స్కిల్డ్ కార్మికులకు ?14,607 నుంచి ?20 వేలకు పెంచినట్టు ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ పెంచిన వేతనాలు వచ్చే జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.కార్మికుల వేతనాల పెంపుపై తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల వేతనాల పెంపు జరగలేదు. తద్వారా రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులు నష్టపోయారు" అని ముఖ్యమంత్రి గారు వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతన సవరణపై ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, వివేక్ వెంకటస్వామి గార్లతో మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మిక సంఘాలు, నాయకులు, ఆయా సంస్థల యాజమాన్యాలు, ఇతర స్టేక్‌హోల్డర్స్ అందరితో సంప్రదింపులు జరిపి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత వేతన సవరణపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం మొట్టమొదటిసారి ఈ నిర్ణయం జరిగిందంటూ సంతోషం వ్యక్తం చేశారు.ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల పెరుగుదల, ఇంటి అద్దె వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది కార్మికులకు శుభవార్త" అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. అనేక దేశాల్లో స్కిల్డ్ లేబర్ కొరత ఉందని, విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెంట్ల చేతుల్లో కార్మికులెవరూ మోసపోవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, అక్కడి కంపెనీలతో సంప్రదింపులు జరిపి వారికి ఏం కావాలో అందుకు అనుగుణంగా ఇక్కడి నుంచి కార్మికులను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా రక్షణగా ఉంటుందని, తొందర్లోనే మరిన్ని మంచి ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకొస్తుందని చెప్పారు.గతంలో ప్రమాదవశాత్తు గల్ఫ్ దేశాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని కూడా తీసుకొచ్చే పరిస్థితి ఉండేది కాదని, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారి అండగా నిలవడమే కాకుండా ఆ కుటుంబాలకు ?5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు.

మీ
చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

## ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 21 (అన్వేషనేత్రం ):



జిల్లాలో నాలుగు రోజుల పాటు ఎండ తీవ్రత మరియు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

లి లిమధ్యాహ్నం బయటకు రావద్దు:లి ఉదయం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని తెలిపారు.

లి లిద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి:లి దాహం వేయకపోయినా సరే తరచూ నీరు తాగుతుండాలి. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లవణాల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చు.

లిదుస్తుల ఎంపిక:లి బయటకు వెళ్లేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి. తలకు టోపీ, రుమాలు లేదా గొడుగు తప్పనిసరిగా ఉపయోగించాలి.

కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయనైనది

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

## ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు

భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు.ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను షఎవవఎస్త్రఱఝఎ.వసబ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

## నైపుణ్య శిక్షణతోనే నిరుద్యోగానికి చెక్

### పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం

### టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులతో మమేకమైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





మహబూబ్‌నగర్ పట్టణ యువతకు ఉపాధి అవకాశాల దిశగా నైపుణ్య శిక్షణే బంగారు బాట అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న ఉద్యోగ, ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు శిక్షణ విధానం, కోర్సుల నాణ్యతపై ట్రైనర్లను అడిగి వివరాలు సేకరించారు.యువతకు డిగ్రీలు మాత్రమే సరిపోవని, కాలానుగుణ నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. గతంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఎంఎస్ ఆఫీస్ కంప్యూటర్ కోర్సు పూర్తి చేసిన ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రస్తుతం టాస్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్వ్యూ టెక్నిక్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు ఫీజుల భారం వల్ల శిక్షణకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తన సొంత నిధుల ద్వారా సహాయం అందిస్తూ ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులు చూపుతున్న ఆసక్తి, నేర్చుకునే తపన తనను ఎంతో ఆకట్టుకుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారానే రాష్ట్ర యువత భవిష్యత్తు బలోపేతం అవుతుందని, నిరుద్యోగ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా టాస్క్ సంస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని కొనియాడుతూ ట్రైనర్లు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంపీ ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, టాస్క్ ఇంచార్జి హెచ్.సతీష్ కుమార్, ట్రైనర్లు ఎం.సతీష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద జాగ్రత్తలు పాటించాలి: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి.



బ్యాంకులకు వచ్చే ప్రజలు, బ్యాంకు అధికారులు, సిబ్బంది భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మరికల్ సీఐ భగవంత్ రెడ్డి సూచించారు. మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్ఐ రాములు మరికల్ పట్టణంలోని బ్యాంకులను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బ్యాంకుల పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. బ్యాంకులకు నగదు లావాదేవీల కోసం వచ్చే ఖాతాదారులు అపరిచితుల మాటలు నమ్మవద్దని, డబ్బు లెక్కించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ... బ్యాంకుల వద్ద నిత్యం రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులో నగదు డ్రా చేసిన తర్వాత డబ్బును బహిరంగంగా చూపించకుండా జాగ్రత్తగా తీసుకెళ్లాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు సహాయం పేరుతో దగ్గరకు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే ఏటీఎం కేంద్రాల వద్ద రాత్రి సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటీఎం పిన్ నంబర్‌ను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. బ్యాంకు సిబ్బంది కూడా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతి లావాదేవీపై నిఘా ఉంచాలని సూచించారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అందజేస్తే, వాటిని విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు గురువారం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో నకిలీ విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఏ విధంగా బాధ్యత వహించాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలపై పోలీసు, వ్యవసాయ శాఖల సమన్వయంతో అవగాహన కల్పించారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు విక్రయించిన డీలర్లతో పాటు తయారీ కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ మాట్లాడుతూ, డీలర్లు తమ షాపులకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. షాపులో ఉన్న స్టాక్‌ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇచ్చే ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఫర్టిలైజర్లు, పెస్టిసైడ్స్‌కు సంబంధించిన ఫారమ్‌లు, పీసీలు లైసెన్సులో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని, షాపులో ఉన్న సరుకు, స్టాక్ రిజిస్టర్ మధ్య ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని హెచ్చరించారు. ప్రతి స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌పై మండల వ్యవసాయ అధికారి చేత అటెస్టేషన్ చేయించుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్ కుమార్, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.



## పార్టీ జెండా ఆవిష్కరణ



జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ు=ూ పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు మరియు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బి 1 క్యాంప్ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారత రత్నా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు, సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, సంగీ సంతోష్ లు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, భారత దేశం కోసం, ప్రజల సంక్షేమం, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, యువకులకు ఆదర్శంగా ఆనాడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని తెలిపారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# నవంబర్ వరకూ చమురు సంక్షోభం!



అమెరికా ఇరాన్ దేశాల మధ్య ఇప్పటివరకు ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఫలితంగా హర్మూజ్ జలసంధి దిగ్బంధం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించడం లేదు. రానున్న అక్టోబర్ నవంబర్ వరకు ఈ దిగ్బంధం కొనసాగే సంక్షోభం తప్పదని, నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఈ ప్రభావం భారత్ తోపాటు అనేక దేశాల ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా ఉంటుందని అంచనా వేస్తున్నాయి. పశ్చిమాసియాలో శాంతి సాధనకు ఓ వైపు కృషి జరుగుతున్నా మరో వైపు అమెరికా ఇరాన్ మధ్య చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. అమెరికా కొత్తగా అయిదు షరతులను తెరపైకి తెచ్చి వీటిని ఇరాన్ తప్పనిసరిగా అంగీకరిస్తేనే శాశ్వత కాల్పుల విరమణకు అంగీకరిస్తామని అమెరికా మెలికపెట్టింది. ఇరాన్ తన వద్దనున్న 400 కిలోల శుద్ధి చేసిన యురేనియం తమకు అప్పగించాలని, ఇరాన్ అణు కర్మాగారాల్లో కేవలం ఒక సముదాయం మాత్రమే పనిచేయాలని, మిగిలినవి తక్షణమే మూసివేయాలని, క్షిపణి నిల్వలను పూర్తిగా తగ్గించుకోవాలని అణ్వాయుధాలను ఇరాన్ సొంతం చేసుకోడానికి వీలులేదని అమెరికా షరతులు విధించింది. ఈ షరతులకు ఇరాన్ తలొగ్గడం లేదు. తమ దేశ రక్షణ, భద్రత అవసరాలు దృష్టా అణు కర్మాగారాలను కానీ, అణు నిల్వలను కానీ తగ్గించే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తోంది. ఈ అణ్వాయుధాలు తమ భద్రతకే తప్ప మరే దేశం పైనా దాడి చేయడానికి ఉపయోగించబోమని హామీ ఇస్తోంది. అమెరికా ఆంక్షలు, విధానపరమైన నిర్ణయాల వల్ల తాము అపారంగా నష్టపోయామని, అందుకు తగిన నష్టపరిహారం అమెరికా చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఒప్పందం కుదిరినా యుద్ధం ముగించే ఆలోచన అమెరికాకు లేదని, ఈ మేరకు కచ్చితమైన హామీని అమెరికా ఇవ్వలేకపోతోందని ఇరాన్ చెబుతోంది. ఏదేమైనా అటుఇటు రాద్ధాంత సిద్ధాంతం కొనసాగుతోందే తప్ప ఒక కొలిక్కి రావడం లేదు. ఈ పరిస్థితుల కారణంగా ఇరాన్‌ను ఎలాగైనా తమ దారిలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ట్రంప్ గట్టిగా ఉన్నారు. కొన్ని రోజులపాటు ఇరాన్‌పై సైనిక చర్యలు చేపట్టకపోవడం 'తుపాన్‌కు ముందు ప్రశాంతం'గా ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని సంకేతాలిచ్చారు. సమయం మించిపోతోందని, తమతో త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరించారు. కృత్రిమ మేధ (ఎఐ) సహాయంతో రూపొందించిన ఒక ఫోటోను జత చేస్తూ 'ట్రూత్ సోషల్' లో పోస్టు వైరల్ చేశారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో కొన్ని యుద్ధనౌకలు ప్రయాణిస్తున్నట్టు, వాటిలోని ఒక దాంట్లో ట్రంప్, అమెరికా నేవీ అడ్మిరల్ నిల్చుని ఉన్నట్టు ఫోటో కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధ సన్నాహాలు మళ్లీ ప్రారంభమయ్యే సూచనల్లో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహుతో ట్రంప్ ఆదివారం ఫోన్‌లో చర్చించడం గమనార్హం. ఈ మేరకు ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ ప్రణాళికలు రూపొందిస్తున్నాయని ఇజ్రాయెల్ సైనికాధికారితోపాటు మరో అధికారి తెలిపారు. దీన్ని బట్టి నవంబర్ వరకు యుద్ధం జ్వాలలు విస్తరిస్తాయన్న ఆందోళన ప్రపంచ దేశాల్లో నెలకొంటోంది. ఈ సంక్షోభం నివారించాలంటే భారత్, చైనా, జపాన్, దక్షిణి కొరియా, దేశాలు చొరవ తీసుకుని త్రైపాక్షిక చర్చ సాగించే అవకాశం ఉందని, దీనివల్ల హర్మూజ్ జలసంధిని తెరిపించే మార్గం ఏర్పడుతుందని మూడీస్ రేటింగ్స్ తన నివేదికలో అంచనా వేసింది. మార్చి నుంచి ఇరాన్ హర్మూజ్ జలసంధిని దిగ్బంధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ జలసంధి ద్వారా 90 శాతం నౌకా రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే ముడి చమురు లో 46 శాతం ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. జలసంధిని తెరిచేవరకు బ్యారెల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 90 నుండి 110 డాలర్ల వంతున ధర పెరిగే పరిస్థితి ఉంటుందని అంచనా. ఈ విపత్కర పరిస్థితిని అంచనా వేసిన భారత్ గల్ఫ్ దేశాలనుంచి చమురు నౌకలను రప్పించుకోవడంలో ఎదురువుతున్న ప్రతిబంధకాలను దౌత్య చర్చల ద్వారా నివారించుకొనే ప్రయత్నాలకు ముమ్మరం చేసింది. 20 వేల మెట్రిక్ టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి)తో మార్షల్ ఐలాండ్ జెండాతో ఉన్న ట్యాంకర్ హర్మూజ్ జలసంధిని దాటి శనివారం (మే 16) గుజరాత్‌లోని కాండ్లా నౌకాశ్రయానికి చేరుకోవడం చెప్పుకో తగ్గది. ఖతార్ నుంచి బయలుదేరిన ఈ నౌక మే 13న హర్మూజ్ జలసంధిని దాట గలిగింది. 46,427 టన్నుల ఎల్‌పిజితో నిండిన మరో నౌక 'సన్‌షైన్' గురువారమే హర్మూజ్ జలసంధిని దాటింది. హర్మూజ్ జలసంధిలో భారతీయ నౌకలపై ఇటీవల దాడులు జరగడం, నావికా సిబ్బంది ప్రమాదంలో పడడం తెలిసిందే. దీనిపై ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సామాజిక మండలి ప్రత్యేక సమావేశంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. హర్మూజ్ జలసంధి దిగ్బంధాన్ని దృష్టిలో పెట్టుకొని భారత్ ప్రధాని మోడీ యుఎఇ పర్యటనలో ఈ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం గురించి చర్చలు జరిపారు. ాాశ్రీంశీ =ము౹ – కిందపడినా బిజెపిదే పైచేయి? మన దేశంలో వ్యూహాత్మక చమురు నిల్వలు అరకొరగా ఉండడంతో యుఎఇతో చమురు నిల్వల పెంపునకు ఒప్పందం కుదుర్చుకో గలిగారు. మన పెట్రోలియం నిల్వల్లో యుఎఇ భాగస్వామ్యాన్ని 3 కోట్ల బ్యారెల్లకు చేర్చే ఒప్పందం కుదరడం ఎంతయినా ముదావవాం. ప్రస్తుతం 3.9 కోట్ల బ్యారెల్ల భూగర్భ చమురు నిల్వలను భారత్ నిర్వహిస్తోంది. ఇప్పుడు యుఎఇతో ఒప్పందం వల్ల ఆ సామర్థ్యాన్ని మరో 4.6 కోట్ల బ్యారెల్లకు పెంచుకోవడానికి వీలవుతుంది.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్డ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుభ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి,

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు చెప్పారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న ఆ మహానేత విగ్రహానికి ముఖ్యమంత్రి గారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలను స్మరించుకున్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు నడిపించి ఒక దశ, దిశ చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారని గుర్తుచేశారు. సాంకేతిక యుగం వైపు దేశ యువతను సన్నద్ధం చేసిన నాయకుడని కొనియాడారు. మహాత్మగాంధీ, ఇందిరాగాంధీ లాంటి మహానాయకుల స్ఫూర్తితో పనిచేస్తూ







రాజీవ్ గాంధీ గారు దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని అన్నారు. టెలికాం, కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక విప్లవం తేవడమే కాకుండా పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని భావించి స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మరోసారి బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి గారిని కోరారు. తెలంగాణతో ఇందిరాగాంధీ కుటుంబానికి గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, సలహాదారు వి హనుమంతరావు గారితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్న నాగారం శంకర్"

సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పదవికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని న్యూ వివేరా హోటల్ లో జరిగింది.

ధరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్య కిరణ్ గార్ల పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బీర్ల



అయిల్య మరియు ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్య కిరణ్ గార్లను కలిసి ఎస్సీ విభాగానికి చైర్మన్ పదవికోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఇలాంటి విధానాలను అమలు చేయడం మంచి పరిణామం అని నూతన వరవడికి నిదర్శనమని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ కార్యదర్శి ఫోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు
దర్గా హరిప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.
నమస్కారాలతో... నాగారం శంకర్ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్



# కాళేశ్వరం అంత్య సరస్వతి పుష్కరాల సందర్భంగా గంగా హారతి చేస్తున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ గారు సహచర మంత్రివర్యులు





దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు ఆచరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సరస్వతి నది అంత్య పుష్కరాలు భారతీయ సనాతన ధర్మ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు పేర్కొన్నారు. ఈ మహా పుణ్య కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో ప్రభుత్వం తరపున అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ విస్తృ ర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు

### శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి గారు వేద పండితులు భక్తులు అధిక సంఖ్యలో



### పాల్గొన్నా తేదీ: 21-05-2026గురువారం

: కాళేశ్వరం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా
ఘనంగా ప్రారంభమైన సరస్వతి నది అంత్య పుష్కరాలు
సరస్వతి నది అంత్య పుష్కరాలు నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5:43 గంటలకు పవిత్ర త్రివేణి సంగమంలో తొలి పుష్కర స్నానం నిర్వహించబడింది. ఈ పవిత్ర పుష్కర స్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములవారు, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి రాష్ట్ర అటవీ, పర్యావరణ,



ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నాన ఘాట్లు, తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతా చర్యలు, ప్రత్యేక క్యూ లైన్లు, విశ్రాంతి కేంద్రాలు, పార్కింగ్, అన్నప్రసాద వితరణ వంటి అన్ని ఏర్పాట్లు సమకూర్చినట్లు మంత్రి వెల్లడించారు. దేవాదాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పుష్కరాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ పవిత్ర పుష్కరాల్లో పాల్గొనే ప్రతి భక్తుడికి సరస్వతి దేవి అనుగ్రహం లభించాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు ఆకాంక్షించారు.

## సామాజిక ఉద్యమపితమహులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని కలిసిన దళిత బంధు లబ్ధిదారులు,వినతిపత్రం అందజేత......





మోత్కూరు అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన దళిత బంధు లబ్ధిదారులు డా" బుషిపాక గణేష్ ఆధ్వర్యంలో కలిసిన బృందం..ఈ రోజు హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
28/01/2025 న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి గారు 2వ విడత దళిత బంధు నిధులను గ్రౌండింగ్ పూర్తి చేసి లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్డినెన్స్ జారీ చేశారు కొన్ని జిల్లాల కలెక్టర్లు సక్రమంగా ఆర్డినెన్స్ ను అమలు చేశారు కానీ యాదాద్రి జిల్లా కలెక్టర్ గారు మరియు తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ మందుల సామేలు గారు రెండున్నర సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ మందకృష్ణ మాదిగ గారికి వివరించడం జరిగింది అనంతరం ఆర్డినెన్స్ కాపీలను మంద కృష్ణ మాదిగ గారికి అందించడం జరిగింది మందకృష్ణ మాదిగ గార సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రి గారితో ప్రత్యక్షంగా మాట్లాడతానని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 2వ విడత దళిత బంధు నిధులు విడుదల అయ్యేలా చొరవ చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలెంల నరేందర్ జిల్లా శివాజీ,చెడే సైదులు, జక్కుల గిరిబాబు,ప్రభు,బుషిపాక సంజీవ ,బండి వెంకటేష్,శ్రీరాములు ప్రదీప్ కొండ్ర ప్రభు,నాగరాజు, నిరంజన్,తదితరులు పాల్గొన్నారు...



# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి

### సూర్యాపేటలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 21 (అన్వేషనేత్రం):**

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్ర ఈనాడు ఆఫీస్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత రాజీవ్ గాంధీని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశాన్ని విభజించేందుకు తీవ్రవాద శక్తులు కుట్రలు పన్నిన సమయంలో కూడా దేశ ఏకత్వం కోసం రాజీవ్ గాంధీ పోరాడారని కొనియాడారు. ఇందిర గాంధీ త్యాగస్ఫూర్తిని కొనసాగిస్తూ యువ నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన రాజీవ్ గాంధీ, దేశ అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. దళితులు, బలహీన వర్గాల రక్షణ కోసం 1989లో అట్రాసిటీస్ చట్టాన్ని తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యువతకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు రాజీవ్ గాంధీ తీసుకున్నారని పేర్కొన్నారు. దేశానికి కేవలం ఐదు సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ, యాభై సంవత్సరాల అభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను రాజీవ్ గాంధీ రూపొందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలంగా నిలబడటానికి గాంధీ కుటుంబ త్యాగాలే కారణమని తెలిపారు. ప్రస్తుతం దేశంలో విద్వేష రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు మందుల సూర్య కిరణ్, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత



లక్ష్మాధి, రవి బాబు, తండు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కొనతం రాజేష్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, సంద్రపటి విజయ్ కుమార్, నాయకులు బాలు గౌడ్, మన్నెం మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, రావుల రాంబాబు, భూక్య మహేష్, మద్దేబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్వేషణ నేత్రం

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -- మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కార్మికులకు భారీ శుభవార్త

తెలంగాణలో 12 ఏళ్ల తర్వాత కనీస వేతనాల సవరణ జూన్ 1 నుంచి కొత్త కనీస వేతనాలు అమలు -- 1.11 కోట్ల మందికి లబ్ధి



**హైదరాబాద్, మే 21:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాల సవరణపై కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణ ప్రక్రియను పూర్తి చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని 73 షెడ్యూల్డ్ ఉపాధి రంగాలకు కొత్త వేతన నిర్మాణాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

జూన్ 1, 2026 నుంచి ఈ కొత్త కనీస వేతనాలు అమల్లోకి రానున్నాయి.కనీస వేతనాల చట్టం--1948 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస జీవన ప్రమాణాలు, సామాజిక భద్రత కల్పించేందుకు వేతనాలను నిర్ణయించే అధికారం కలిగి ఉంది. సాధారణంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి కనీస వేతనాలను సవరించాల్సి ఉన్నప్పటికీ, 2006--2012 మధ్య జరిగిన సవరణ తర్వాత మరో సమగ్ర సవరణ చేపట్టలేదు.ఈ విషయాన్ని గురువారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ . రేవంత్ రెడ్డి గారు లి, లికార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి శ్రీ +. వివేక్ వెంకటస్వామిగారు ప్రకటించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి గారు , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గారు రాజ్యసభ

సభ్యుడు అనిల్ యాదవ్ గారు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు.

మంత్రి వివేక్ వెంకటస్వామిగారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్కువ వేతనాలు పొందుతున్న కార్మికుల వేతనాల పెంపునకు చర్యలు తీసుకున్నామన్నారు. గత పది సంవత్సరాల దీ=ా ప్రభుత్వ కాలంలో కనీస వేతనాల సవరణ జరగలేదని పేర్కొన్నారు.

కార్మికులకు సరైన వేతనాలు అందించినప్పుడే వారి ఉత్పాదకత పెరుగుతుందని, కార్మికుల సంతృప్తి ఉన్నప్పుడే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. కనీస వేతనాల కమిటీ చర్చల్లో పరిశ్రమల ప్రతినిధులు కూడా పాల్గొని, పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో వేతనాల పెంపు అవసరమని అంగీకరించారని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మల్లు భట్టి విక్రమార్క గారు , దుద్ధిల్లా శ్రీధర్ బాబు గారు , మంత్రి వివేక్ వెంకటస్వామి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి త్వరగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఈ కొత్త కనీస వేతనాల నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 11 లక్షల మంది కార్మికులపై ప్రభావం చూపనుంది. ఇందులో సుమారు 75 లక్షల మంది అసంఘటిత కార్మికులు, 21 లక్షల మంది మధ్యస్థ నైపుణ్య కార్మికులు, 15.64 లక్షల మంది నైపుణ్య కార్మికులు ఉన్నారు. మొత్తంగా ఈ నిర్ణయం రాష్ట్ర కార్మికుల సంక్షేమానికి ఒక కీలక ముందడుగు కానుందని ప్రభుత్వం పేర్కొంది.

# "జవాబుదారీగా మాట్లాడాలి - వాస్తవాలను గుర్తించాలి"

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి సూచన

**హైదరాబాద్ , మే 21:**

ఆనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలపై, ప్రజాస్వామ్య పరిస్థితులపై ఎన్నో విమర్శలు చేశారు. కానీ నేడు అవన్నీ ఆయన మర్చిపోయినట్టు, మాఫీ అయినట్టు మాట్లాడుతున్న తీరును చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు అన్నారు.ఈరోజు తెలంగాణలో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వీరేశం గారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తపరచుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఆ నాడు ధర్నా చౌక్ ఎత్తి వేసింది ఆ ప్రభుత్వం ఐతే , ఈరోజు ధర్నా చౌక్‌ను పునరుద్ధరించి ప్రజాస్వామ్య హక్కులను తిరిగి తీసుకువచ్చింది ఈ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.మాజీ ×ూగా బాధ్యతాయుతంగా మాట్లాడాలి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై అయన గడీల పాలన అని విమర్శించిన విషయాన్నీ గుర్తు చేస్తూ మళ్ళీ అదే పార్టీలో చేరి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏముంది అని వీరేశం గారు ప్రశ్నించారు. బండి బగీరథ్ విషయంలో ముందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, కేసు దర్యాప్తు చట్టపరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు.తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

తెలంగాణ పోలీసులపై అనవసర విమర్శలు చేయడం తగదని, దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక మోడల్‌గా నిలిచిందని వీరేశం గారు కొనియాడారు. ఈ రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ పనితీరు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోంది

మా ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోందని, ఎవరిపైనా పక్షపాతం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం మానుకుని వాస్తవాలను గుర్తించాలని వీరేశం గారు కోరారు.




# మిషన్ భగీరథ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి:ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి



**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 21 :**

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) కృపాకర్ రెడ్డికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగంలో ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కార్మికుల జీతాల్లో పెరుగుదల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా విభాగం శాశ్వత స్వరూపంలో కొనసాగుతున్నందున మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పటి వరకు తాత్కాలికంగా ప్రతి నెల రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను సక్రమంగా అమలు చేయాలని, కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు చెల్లించే విధానం తీసుకురావాలని సూచించారు. మిషన్ భగీరథ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీమా సౌకర్యం కల్పించాలని, లైన్‌మెన్‌లకు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులకు తక్కువ వేతనాలే వస్తుండగా, అవి కూడా ప్రతి నెల సమయానికి చెల్లించకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రమిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే వేతనాలు పెంచాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తుందని దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పాక శీను, జిల్లా నాయకులు తిరుగుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

# కౌమార బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

## పానగల్ యూపీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరం ప్రారంభించిన మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి







**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 21:**

'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల యాక్షన్ ప్లాన్'లో భాగంగా 15--18 ఏళ్ల కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం పానగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాన్ని గురువారం మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ నెల 23 వరకు కొనసాగనున్న ఈ శిబిరంలో రక్తహీనత, మధుమేహం, బీఎంఐ పరీక్షలతో పాటు నెలసరి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కౌమార బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కౌమార దశలో సరైన జాగ్రత్తలు, సమతుల ఆహారం, పరిశుభ్రత పాటించడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం, నెలసరి పరిశుభ్రతపై ప్రతి బాలిక అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ హార్మోన్ల మార్పుల కారణంగా ఈ వయస్సులో బాలికలు శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆరోగ్యకర జీవనశైలి, సరైన పోషకాహారం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తబస్సుం మాట్లాడుతూ ఋతుస్రావ సమస్యలు, మొటిమలు, బలహీనత, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు కౌమార దశలో ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. సరైన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కార్పొరేటర్లు పేర్ల మల్లేశ్వరి, ఆలకుంట్ల ఝాన్సీ, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 89 మంది కౌమార బాలికలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

# దేశ అభివృద్ధికి రాజీవ్ దూరదృష్టి

## డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత


**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,మే 21:**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండలోని యాదవ సంఘం భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీని దేశ ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశానికి నూతన దిశానిర్దేశం చేసిన మహానేతగా ఆయన సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. స్వాతంత్ర్యం






అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. చరిత్రలేని బీజేపీ పార్టీ కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. దేశ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ 2029లో దేశ ప్రధానిగా అవతరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేశ్, ఎస్సీ సెల్ చైర్మన్ బొడ స్వామి, జిల్లా సీనియర్ నాయకులు ఎండి ముంతాజ్ అలీ, ఏళ్ల రవీందర్ రెడ్డి, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, చింత ధనుంజయ్, జమ్ము అశోక్, ఇందనూరి శ్రీను, ఎండి అజీజ్, ఎండి షఫీ, శరత్, గంజి వేణు, కత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




దేశ ప్రధానిగా అత్యుత్తమ సేవలందించి. నూతన సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచిన భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు.



ఈరోజు భారత మాజీ ప్రధాన మంత్రి, భారత్ రత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించాను.భారతదేశ ఆధునీకరణ, ఐటీ, టెలికమ్యూనికేషన్, యువత సాధికారతకు రాజీవ్ గాంధీ గారి సేవలు చిరస్మరణీయమైనవి. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతకు గొప్ప అవకాశం ఇచ్చిన దూరదృష్టి నాయకుడు ఆయన.


అలాంటి మహానేత ఆలోచనలతో నడిచే కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నాను.

--- డా. రేఖ బోయలపల్లి

ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ | తెలుగు దినపత్రిక

# ఆట



# పంత్ కెరీర్ ముగిసినట్లేనా..?




ఐపీఎల్ 2026 ముగియక ముందే భారత క్రికెట్‌లో మరో భారీ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జూన్ 6 నుంచి ప్రారంభమయ్యే ఏకైక టెస్టు కోసం బీసీసీఐ ప్రకటించిన జట్టులో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది రిషబ్ పంత్ డిమోషన్. టీమ్‌ఇండియా భవిష్యత్ నాయకుల్లో ఒకడిగా భావించిన పంత్‌ను టెస్టు వైస్ కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ.. అనుభవజ్ఞుడు కేఎల్ రాహుల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయం ఇప్పుడు భారత క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలికిన తర్వాత భారత జట్టులో నాయకత్వ మార్పులు వేగంగా జరిగాయి. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను టెస్టు కెప్టెన్‌గా ఎంపిక చేసిన సెలెక్టర్లు.. అప్పట్లో రిషబ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. కానీ ఇప్పుడు కేవలం కొద్ది కాలంలోనే పంత్ నుంచి ఆ బాధ్యతలను తీసేసి, కేఎల్ రాహుల్‌కు అప్పగించడం గమనార్హం. జూన్ 6 నుంచి ముల్లన్‌పూర్ వేదికగా ప్రారంభమయ్యే ఈ టెస్టులో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా జట్టును నడిపించనున్నాడు. అతనికి డిప్యూటీగా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. ఈ మార్పుతో టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్ నాయకత్వంపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. రిషబ్ పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ఒక్కసారిగా తీసుకున్న నిర్ణయం కాదని తెలుస్తోంది. దీనికి పలు కారణాలు ఉన్నాయని బీసీసీఐ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కెప్టెన్సీ ఒత్తిడి అతని సహజమైన దూకుడు బ్యాటింగ్‌ను ప్రభావితం చేస్తోందనే అభిప్రాయం సెలెక్టర్లలో బలపడిందని సమాచారం. ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా పంత్ ప్రదర్శన తీవ్ర విమర్శలకు గురైంది. బ్యాటింగ్‌లోనూ అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. కీలక మ్యాచ్‌ల్లో తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రశ్నార్థకంగా మారాయి. దీంతో నాయకత్వ బాధ్యతల కంటే అతను పూర్తిగా బ్యాటింగ్‌పైనే దృష్టి పెట్టాలని బోర్డు భావించినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. గతంలో దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ మైదానం వెలుపల ఉన్న సమయంలో పంత్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఆ సమయంలో అతని ఫీల్డ్ సెట్టింగ్స్, బౌలింగ్ మార్పులు టీమ్ మేనేజ్‌మెంట్‌ను పెద్దగా ఆకట్టుకోలేదని సమాచారం. రిషబ్ పంత్ అంటే భారత అభిమానులకు వెంటనే గుర్తొచ్చేది గబ్బా హీరోయిక్స్. ఒంటరిగా మ్యాచ్‌ను తిప్పేసే దూకుడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడినప్పుడు పంత్ అత్యంత ప్రమాదకరమైన మ్యాచ్ విన్నర్‌గా మారతాడని బీసీసీఐ నమ్ముతోంది. అందుకే ఇప్పుడు అతనిపై ఉన్న నాయకత్వ భారం తగ్గించి, పూర్తిగా వికెట్ కీపర్-బ్యాటర్ పాత్రకే పరిమితం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ దిగ్గజాలు క్రమంగా టెస్టు జట్టుకు దూరమవుతున్న నేపథ్యంలో ఇప్పుడు అనుభవజ్ఞుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో కేఎల్ రాహుల్ జట్టులో అత్యంత అనుభవం ఉన్న ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రాహుల్ ఇప్పటికే భారత జట్టుకు మూడు టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2022లో జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్‌ను నడిపించడంతో పాటు.. బంగ్లాదేశ్ పర్యటనలో కూడా నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ప్రశాంత స్వభావం, క్లిష్ట పరిస్థితుల్లో స్థిరంగా ఆలోచించే తీరు అతనికి ప్లస్ పాయింట్‌గా మారాయి. అందుకే యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సరైన సపోర్ట్‌గా రాహుల్‌ను సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్‌కు ఎదురైన ఎదురుదెబ్బ కేవలం టెస్టులకే పరిమితం కాలేదు. అతను ఇప్పటికే టీ20 సెటప్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు కూడా అతనికి చోటు దక్కలేదు. దీంతో మూడు ఫార్మాట్లలోనూ తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి పంత్ ఇప్పుడు భారీగా పరుగులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశీయ క్రికెట్, రాబోయే సిరీస్‌లలో తన బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన ఒత్తిడి ఇప్పుడు పంత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది.



# ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన


**జట్టులోకి హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్**

ఐపీఎల్ 2026 ఫీవర్ ముగిసేలోపే టీమ్‌ఇండియా మళ్లీ ఇంటర్నేషనల్ క్రికెట్ మోడ్‌లోకి ఎంటర్ కానుంది. మే 31న ఐపీఎల్ ఫైనల్‌తో మెగా టోర్నీ ముగియనుండగా.. వెంటనే జూన్‌లో అఫ్గానిస్థాన్‌తో కీలక సిరీస్‌కు భారత్ సిద్ధమవుతోంది. స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌లో ఒక టెస్టు, మూడు వన్డేలు ఉండనున్నాయి. ఈ టూర్ కోసం భారత సీనియర్ సెలక్షన్ కమిటీ తాజాగా జట్లను ప్రకటించింది. ఈసారి జట్టులో యువ ఆటగాళ్లకు పెద్దపీట వేయడం విశేషం. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా విశ్రాంతి ఇచ్చారు. మరోవైపు వన్డే జట్టులో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యలకు చోటు దక్కినా.. వారి ఎంపిక ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. మహ్మద్ షమి విషయంపై సెలక్షన్ కమిటీ చర్చించలేదని తెలిపారు. ఈ సిరీస్‌లో యువ క్రికెటర్లకు భారీ అవకాశం దక్కింది. హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్ తొలిసారిగా భారత జట్టులో స్థానం సంపాదించారు. ముఖ్యంగా ప్రిన్స్ యాదవ్ వన్డే జట్టులోనే చోటు దక్కించుకోవడం ఆసక్తికరంగా మారింది. టెస్టు జట్టుకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్ వంటి యువ ఆటగాళ్లతో జట్టు బలంగా కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్ కీలక బాధ్యతలు తీసుకోనున్నారు. వన్డే జట్టులో మాత్రం అనుభవం-యువత కలయిక కనిపిస్తోంది. కెప్టెన్‌గా మళ్లీ శుభ్‌మన్ గిల్‌కే బాధ్యతలు అప్పగించగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి సీనియర్ బ్యాటర్లు జట్టుకు బలం కానున్నారు. ఇషాన్ కిషన్ తిరిగి వన్డే సెటప్‌లో చోటు సంపాదించగా.. అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి పేసర్లు అఫ్గాన్ బ్యాటర్లకు సవాల్ విసరనున్నారు.

అఫ్గాన్‌తో ఏకైక టెస్టుకు భారత జట్టు..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ధ్రువ్ జురెల్, హర్ష్ దూబె.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ | తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA





# బాలల చిత్రంగా సమ్మర్ హాలిడేస్

ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# కురుప్ప వసూళ్ల సునామీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం కేవలం 4 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. వారాంతంలోనే కాకుండా వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా థియేటర్లలో భారీ వసూళ్లను సాధించింది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ట్రెండీగా, చాలా స్టాం÷-రగ్‌గా ఉన్నాయి. ఈ జోరు చూస్తుంటే సూర్య సినీ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కరుప్పు' నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. పాత రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్న ఈ చిత్రం త్వరలోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాక్‌టెయిల్-2 విభిన్నమైన మూవీ

## హీరోయిన్ రష్మిక మందన్నా

వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె 'కాక్‌టెయిల్ 2' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. 'కాక్‌టెయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434